క్లుప్తంగా

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు



మాట్లాడుతున్న అన్వేష్

ఇచ్ఛాపురం: క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడుగా పట్టణానికి చెందిన ప్రత్తి అన్వేష్‌ని నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి క్రిస్టియన్లు కృతజ్ఞతలు తెలియశారు. శనివారం సాయంత్రం జాడుపూడిలోని ఈస్టర్ బిలీవర్స్‌చర్చ్‌లో పాస్టర్స్ విశ్వాసుల ఉపవాస ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అన్వేష్‌ను సత్కరించారు. అనంతరం అన్వేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్నివర్గాల వారితో సమానంగా క్రిస్టియన్ల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ అనేక పథకాలు అమలు చేశారన్నారు. మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, జెడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త సాయిరాజ్, మున్సిపల్ చైర్మన్ పిలక రాజలక్ష్మి, మేడిద జాన్సన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న గురుప్రసాద్

ఇచ్ఛాపురం: పట్టణంలోని పంజావీధి, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ గురుప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ రెండు కేంద్రాల్లో 1431 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోవాల్సి ఉందన్నారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.. డీటీ శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి ఇబ్బందుల్లేకుండా చర్యలు



మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండలో మంచినీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నామని ఆ వార్డు కౌన్సిలర్ బృందావతిగోపి అన్నారు. జంగాలవీధిలో మోటారు పాడై నీటి సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు ఫిర్యాదు చేశారు. ఇబ్బందులు పడుతున్న విషయం మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే మరమ్మతులు చేసి నీటిని అందించామన్నారు. కొత్తగా మోటారుతో పాటు పైపులు మార్చామన్నారు.

సేవా కార్యక్రమాలు నిర్వహించండి



కేవీ సూర్యనారాయణరాజు

కాశీబుగ్గ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13వ ఏటలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కేవీ సూర్యనారాయణరాజు నాయకులకు సూచించారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీతో పాటు పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో పార్టీ జెండాను ఎగురవేయాలని కోరారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

కాశీబుగ్గ: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా అందజేస్తున్న వివిధ శిక్షణలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని జిల్లా ఏసీ మెకానిక్ల సంఘం అధ్యక్షులు సీపాన రాజగోపాలరావు అన్నారు. జిల్లా ఏసీ మెకానిక్ల సేవా సంఘం ఆధ్వర్యంలో టెక్కలి, పలాస రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఉన్న మెకానిక్ల వార్షికోత్సవ సమావేశాన్ని శనివారం పలాసలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిస్టబిస్ వంటి కంపెనీలు ఉచిత శిక్షణలు అందిస్తున్నాయన్నారు. వృత్తితో పాటు సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొనాలన్నారు. ఇప్పటికే పలువురికి ఆర్థిక సాయం చేసినట్టు చెప్పారు. సంఘ కార్యదర్శి ప్రభాకర్, పలాస సంఘ సభ్యులు మర్రి వేణు, మాధవ్, ఉదయ్, పవన్, కుమార్, రాజశేఖర్, జనార్ధన్ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

కంచిలి: గొల్లకంచిలి గ్రామంలోని రాళ్ల చెరువు గట్టుపై నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై కంచిలి పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ సందర్భంగా ముగ్గురిని అదుపులోకి తీసుకొన్నారు. వీరి వద్ద నుంచి 8,640 రూపాయలను స్వాధీనం చేసుకున్నామని.. కేసునమోదు చేసినట్టు ఎస్సై ఎస్.చిరంజీవి తెలిపారు.



టెక్కలి రూరల్: ప్రచారంలో నాయకులు



ఇచ్ఛాపురం: ప్రచారంలో పాల్గొన్న నాయకులు



మందస: సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు

సుధాకర్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం



సోంపేట: పాత్రఖండ పాఠశాల ఉపాధ్యాయులకు కరపత్రాలు అందజేస్తున్న యశోద తదితరులు

మందస: శాసన మండలి ఎన్నికల ప్రచార ఘట్టం శనివారం సాయంత్రంతో ముగిసింది. చివరి రోజున పట్టభద్రుల ఎమ్మెల్సీగా వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేశారు. మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావులు కొత్తపల్లి, సొండిపూడి, మూలిపాడు, బీఎస్‌పురం, సిద్దిగాం తదితర పంచాయతీలో పర్యటించారు. పట్టభద్రులను కలిసి సుధాకర్‌కు తొలి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్‌లు సేనాపతి దివ్య, గున్న రమణ, గుసిరి వెంకటరావు, నాయకులు చింతాడ గణపతి, కర్రి వెంకటరావు, ఎస్.ప్రకాశరావు, ఈశ్వరరావు, గవ్వ గౌరమ్మ, పైల నారాయణ, కోఆప్షన్ సభ్యుడు యవ్వారి నాగేశ్వరరావుఉన్నారు.

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి, హరిశ్చంద్రపురం, చిన్న హరిశ్చంద్రపురం, సాలిపేట, బాపన్నపేట, వింజాంపాడు గ్రామాల్లో నాయకులు ప్రచారం చేసి సుధాకర్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ కాళ్ల సంజీవరావు, ఎంపీటీసీ సభ్యులు బొడ్డు అప్పన్న, బగాది దివాకర్, పార్టీ ఎన్నికల కన్వీనర్లు బమ్మిడి శ్రీనివాస్, తర్ర కామినాయుడు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ లొద్దపుట్టి-2 ఎంపీటీసీ సభ్యురాలు ఆశి మంధాకిని లొద్దపుట్టి, జగన్నాతపురం గ్రామాల్లో ప్రచారం చేశారు.

సంతబొమ్మాళి: సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు కోరారు. మేఘవరం, లక్కివలస, చిన్నతుంగాం, దండుగోపాలపురం, వడ్డీతాండ్ర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు ఎం.అప్పారావు, పి.రామకృష్ణ, ఎన్.భీమారావు, కె.సతీష్, ఎం.భాస్కర్‌రెడ్డి, కొన్న శ్రీరాములు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకులు సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: ప్రచారం చేస్తున్న మంధాకిని తదితరులు

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 16వ వార్డులో నాయకులు ప్రచారం నిర్వహించారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధికంగా నివసిస్తున్న టీచర్స్‌కాలనీ, శ్రీనివాసనగర్ కాలనీలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి మార్పు యుగంధర్, రవింద్రనాథ్ పండా, తామాడ రమేష్, చిరంజీవి, సాహిద్, వాసుదేవ రావు, వినోద్‌కుమార్, బలివాడ నాగు, కుమార్ అప్పో, మహిళాశక్తి కన్వీనర్ వాసవి, గృహసారథులు నవీన్‌కుమార్, స్వప్నకుమారి, స్థానిక పెద్దలు తమ్మినాన వైకుంఠరావు, పిచ్చేటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

సోంపేట: సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద కోరారు. పాత్రఖండ, అనంతపురం, గొనకపాడు, కుమ్మరపాడు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను కలిసి ఓటును అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు తడక జోగారావు, పాత్రఖండ సర్పంచ్ కామేశ్వరరావు, దున్న భైరి పాల్గొన్నారు.

టెక్కలి రూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, స్థానిక సంస్థల అభ్యర్థి నర్తు రామారావుకు ఓటు వేసి గెలిపించాలని టెక్కలి పీఏసీఎస్ చైర్‌పర్సన్ పి.జగన్‌మోహన్‌రావు, పార్టీ సీనియర్ నాయకుడు చింతాడ గణపతి కోరారు. టెక్కలి పరిధిలోని పలువురు ఓటర్లను కలిసి ప్రచారం చేశారు. అక్కవరం ఎంపీటీసీ సభ్యుడు జి.రాజేష్, నాయకులు బి.తులసి, కె.జీవన్, బి.రాజు, డి.కిరణ్, కె కృష్ణరావు ఉన్నారు.



కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ సభ్యులు



సంతబొమ్మాళి: ప్రచారం నిర్వహిస్తున్న వసంతరెడ్డి తదితరులు



కాశీబుగ్గ: టీచర్స్‌కాలనీలో ప్రచారం చేస్తున్న భవానీశంకర్ తదితరులు

ఆప్‌కాస్‌లో చేర్చాలని వినతి



ఎమ్మెల్సీ దువ్వాడకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

టెక్కలి: మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలల్లో ప్రైవేట్ ఏజన్సీ ద్వారా అవుట్ సోర్స్ ప్రాతిపదికన పనిచేస్తున్న తమను ఆప్‌కాస్ (ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ఫర్ అవుట్ సోర్స్‌డ్ సర్వీసెస్) చేర్చాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించినప్పటికీ దిగువస్థాయిలో కాలయాపన చేస్తున్నారని సిబ్బంది అన్నారు. తక్షణమే తమను ఆప్‌కాస్‌లో చేర్చే విధంగా సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ టెక్కలిలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. సీఎం జగన్ ఎంతో మంచి ఆలోచనతో ఆప్‌కాస్ ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. తక్షణమే తమను ఆప్‌కాస్‌లో చేర్చి పెండింగ్ వేతనాలు అందజేయాలని కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో జి.ఆది, ఆర్.రామారావు, ఎల్.కిశోర్, డి.దేవేంద్ర, జి.కిశోర్, సిమ్మన్న తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ బీమా కోసం జీవాల గుర్తింపు

కోటబొమ్మాళి: వైఎస్సార్ బీమా కోసం జీవాల గుర్తింపు చేపడుతున్నట్టు కోటబొమ్మాళి వెటర్నరీ ఏడీ మంద లోకనాథం తెలిపారు. మండలంలోని 38 పంచాయతీల్లో 98,700 గొర్రెలు, మేకల గుర్తింపు ప్రక్రియ ప్రస్తుతం చేపడుతున్నామన్నారు. ఇందులో భాగంగా పాకివలస గ్రామంలో గుర్తింపు ప్రక్రియను శనివారం చేపట్టారు. రానున్న రోజుల్లో బీమా పథకం వర్తింపు కోసం మేకలు, గొర్రెలను గుర్తించి వాటి చెవులకు ట్యాగ్‌లు అమర్చారు. ఇప్పటికే 20,770 ఆవులు, గేదెలను గుర్తించి ట్యాగులు అమర్చినట్లు వివరించారు.



గొర్రెల గుర్తింపులో పాల్గొన్న ఏడీ లోకనాథం

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

మెళియాపుట్టి: మండలంలోని చాపర గ్రామంలో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో పలాస వైపునుంచి మెళియాపుట్టి వైపు ఓ కారు శరవేగంగా దూసుకువస్తూ అదుపుతప్పి చాపర మెయిన్ రోడ్డు ప్రాంతంలో ఉన్న విద్యుత్ స్తంభానికి బలంగా ఢీకొంది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. సేఫ్టీ బెలూన్స్ తెరుచుకోవడంతో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు స్వల్పగాయాలతో బయటపడినట్లు స్థానికులు తెలిపారు. హిరమండలం మండలానికి చెందిన వారుగా తెలుస్తుంది. అర్ధరాత్రి సమయంలో జనసంచారం లేకపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. విద్యుత్ శాఖ అధికారులు సమాచారం అందుకుని రాత్రికి రాత్రే మరమ్మతులు చేశారు.

● చోడి పంటకు చీరే రక్ష



అడవి పందులు, పక్షుల నుంచి పంటలను రక్షించుకోవడానికి రైతులు వినూత్న ఆలోచనలు చేస్తున్నారు. కొతారీ, డొంకూరు, హరిపురం గ్రామాలకు చెందిన రైతులు రబీ సీజన్‌గా చోడి పంటను సాగు చేస్తున్నారు. అయితే పంటను అడవి పందులు, పక్షులు నాశనం చేస్తున్నాయి. వీటి నుంచి రక్షణగా పంట చుట్టూ రంగురంగుల చీరలు రక్షణ కవచంగా కట్టి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. -ఇచ్ఛాపురం రూరల్

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మందస: భైరిసారంగపురం పంచాయతీ పరిధి రాధాకృష్ణపురం గ్రామ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల/కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ రఘు పాత్రుని సుభాషిణి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదో తరగతిలో 80, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 40, బైపీసీలో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఐదో తరగతి ప్రవేశాలకు సంబంధించి విద్యార్థినులు 3, 4వ తరగతులు, ఇంటర్‌లో చేరబోయే వారు 9, 10వ తరగతులు వరుసగా ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన విద్యాసంస్థలో చదివి ఉండాలన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈనెల 24వ తేదీలోగా హెచ్‌టీటీపీ:ఎస్//ఏపీజీపీసెట్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 23న ఉదయం పది నుంచి 12 మధ్యాహ్నం గంటల వరకు ఐదో తరగతి, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు ప్రవేశ పరీక్ష ఎంపిక చేసుకున్న కేంద్రంలో ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు గురుకులం పని వేళల్లో సంప్రదించాలని సూచించారు.

కంచిలి గురుకులంలో..

కంచిలి: కంచిలిలోని డాక్టర్ అంబేడ్కర్ బాలుర గురుకుల విద్యాలయంలో ఐదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరాల్లో ప్రవేశానికి ఈ నెల 24వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎం.రమణ తెలిపారు. ఐదో తరగతిలో 80, ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 40 సీట్ల చొప్పున ఉన్నాయన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

ఇచ్ఛాపురం: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఉద్యోగులంతా వారి ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవడానికి వీలుగా అధికారులు ఆన్‌డ్యూటీ సదుపాయం కల్పించాలని చైర్‌పర్సన్ కోరారు.

నేడు బొడ్డేపల్లి శత జయంతి కార్యక్రమం

కాశీబుగ్గ: దివంగత బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. కాశీబుగ్గ ఎస్ఎఫ్ఎస్ పాఠశాల మైదానంలోని గాలిమేడలో నిర్వహించే కార్యక్రమానికి ఆయన అభిమానులు, నాయకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

క్రీడలతో మానసిక వికాసం



మాట్లాడుతున్న సీఐ ఈశ్వరచంద్రప్రసాద్

● ఇచ్ఛాపురం సీఐ ఈశ్వరచంద్రప్రసాద్
● ఆర్.భైరిపురంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీ ప్రారంభం

కవిటి: క్రీడలతో శారీరక, మానసిక వికాసం పెంపొందుతోందని ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వరచంద్రప్రసాద్ అన్నారు. ఆర్.భైరిపురం గ్రామంలో ఆహ్వానిత రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ఇస్తున్న ప్రోత్సాహం అభినందనీయమన్నారు. వ్యయప్రయాసలతో కూడుకున్న పోటీలను యువత బాధ్యతగా నిర్వర్తించడం శుభ పరిణామమన్నారు. సర్వీసు చేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కవిటి ఎస్సై కె.రాము, గ్రామపెద్దలు పుల్లట ప్రభాకరరావు, పిరియా ఆనందరావు, పుల్లట రాంకుమార్, గున్న ప్రకాశరావు, షటిల్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తమరాల జయరాం, జిల్లా క్రికెట్ సంఘం ప్రతినిధులు టీవీ రమణ, బెందాళం శోభన్‌బాబు పాల్గొన్నారు.

'పది'లో శతశాతం ఫలితాలే లక్ష్యం



ఇచ్ఛాపురం రూరల్: మాట్లాడుతున్న హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్



కవిటి: మాట్లాడుతున్న ఎంఈవో ధనంజయమజ్జి

కవిటి: వచ్చేనెల మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించి జిల్లాస్థాయిలో కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అగ్రస్థానంలో నిలవాలని మండల విద్యాశాఖాధికారి ధనంజయమజ్జి అన్నారు. పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ ఫలితాల సాధనలో భాగంగా ఉదయం, సాయంత్రం స్టడీ అవర్ల నిర్వహణ, వెనుకబడిన సీ,డీ గ్రేడ్ విద్యార్థుల ప్రమాణాల పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఉపాధ్యాయ సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఇంటివద్ద టీవీలకు ఆకర్షితులవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పేరెంట్స్‌కమిటీ అధ్యక్షుడు మొగిలిపురి కృష్ణారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతులు..

ఇచ్ఛాపురం రూరల్: పదో తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్టు కొళిగాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్రనాథ్ పట్నాయక్ చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు విద్యాశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని, అందుకు ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉందన్నారు. టెన్త్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు పరీక్షలంటే భయం పోగొట్టేందుకు మనమంతా వారికి అవగాహన కల్పించాలన్నారు. అలాగే రాత్రి వేళ ఎక్కువ సమయం మేల్కొని చదవాలంటూ పిల్లలపై ఒత్తిడి తీసుకురావద్దని తల్లిదండ్రులకు సూచించారు.

పట్టుదలతో చదివితే విజయం సాధ్యం

మందస: విద్యార్థినులు పట్టుదలతో చదివితే విజయం సాధ్యమని కేజీబీవీ ప్రిన్సిపాల్ రఘుపాత్రుని వాసంతి, పీఎంసీ చైర్మన్ సాప రామారావు అన్నారు. వీరగున్నమ్మపురం సమీపంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల/కళాశాలలో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షల సమయం దగ్గరపడిందని, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, పోటీతత్వంతో చదవాలని టెన్త్, ఇంటర్ విద్యార్థినులకు సూచించారు. ప్రభుత్వం విద్యకు అన్ని సదుపాయాలు కల్పిస్తోందన్నారు. సద్వినియోగం చేసుకుని విద్యార్థినిలు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం తల్లిదండ్రులు ఆశీస్సులను విద్యార్థినులు తీసుకున్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ టి.మహేశ్వరి, ఉపాధ్యాయులు ఎల్.లలితాకుమారి, ఎస్.జ్యోత్స్నదేవి, ఎస్.మీనా, పి.భవానీ, పి.భాగ్యలక్ష్మి, కె.భారతి పాల్గొన్నారు.



మందస: తల్లిదండ్రుల దీవెనలు తీసుకుంటున్న విద్యార్థినులు

గుర్తు తెలియని వ్యక్తికి తీవ్రగాయాలు

కంచిలి: భైరిపురం కూడలిలో జాతీయ రహదారి పక్కన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో సుమారు 40 ఏళ్ల వయసు ఉన్న గుర్తు తెలియని వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనిపై స్థానిక వీఆర్వో మద్దు ఉమాపతి శనివారం వేకువజామున కంచిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పలాస నుంచి ఇచ్ఛాపురం వెళ్లే మార్గంలో ఎడమ వైపున నడుచుకుంటూ వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన వాహనం ఢీకొట్టడంతో ప్రమాదం జరిగినట్టు భావిస్తున్నారు. క్షతగాత్రుడిని ఎన్‌హెచ్ సిబ్బంది 108 అంబులెన్స్‌లో సోంపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రికి రిఫర్ చేశారు. వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కంచిలి ఎస్సై ఎస్.చిరంజీవి తెలిపారు.



చికిత్స పొందుతున్న క్షతగాత్రుడు